

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

జెజ్జనకరి జనారే... ఎర్రజెండా

- ధూం..ధాంగా సీపీఐ (ఎం) రోడ్‌షో
- ఎర్రదండులో ఉప్పొంగిన ఉత్సాహం
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓటు నినాదాలుతో... మారుమోగిన ఇబ్రహీంపట్నం వీధులు
- మోడీ, బీఆర్ఎస్ సర్కార్‌కు చరమగీతం పాడాలి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ పిలుపు
- వారంతా అదానీ, అంబానీ వారసులు
- మనమంతా రాజ్యాంగ బిడ్డలం
- రెండుసార్లు గెలిపిస్తే మోసం చేసిన మోడీ, కేసీఆర్
- ఫార్మాసిటీ రైతులకు పరిహారంలో కేసీఆర్ మోసం..
- ప్రజలతో చిందేసిన సీపీఐ(ఎం) నాయకత్వం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య
- ఎర్రజెండా పాటలు, డ్యాన్సులతో దద్దరిల్లిన అంబేద్కర్ చౌరస్తా







2, 8లో...

"జెజ్జనకరి జనారే.. ఎర్రజెండా గెలవాలే".. అందరి నోటా అదే మాట. సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం జోరందుకుంది. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిని యాదయ్యను గెలిపించాలని శనివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన రోడ్‌షో ధూం-ధాం గా సాగింది. మహిళల చిందులు.. బతుకమ్మ ఆటలు.. డప్పు వాయిద్యాలు.. డోలు మోతలు.. ఎర్రజెండా కవాతులు. బతుకమ్మ బహుకరణాలు.. రైతన్న వారసులుగా ఎడ్ల నాగండ్ల బహూకరణ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సమరశంఖం. అదానీ, అంబానీ వారసులపై విమర్శనాస్త్రాలు. 'మనమంతా రాజ్యాంగ బిడ్డలం. అదానీ, అంబానీ వారులు వారంటూ విమర్శనాస్త్రాలు. వారికి వ్యతిరేకంగా ప్రజలను నిలబడదాం. బూర్జువాలపై కలబడదాం. ఎర్రజెండాను గెలిపిస్తాం' అంటూ సాగిన ప్రదర్శనతో ఇబ్రహీంపట్నం మోరుమోగింది. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ రోడ్‌షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన సభలో బృందాకారత్ మాట్లాడారు.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రతినిధి

తిరోగమనంలో ..

శేరిలింగంపల్లి కాంగ్రెస్

- అంతుచిక్కని అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ వైఖరి
- ఎవరిని నమ్మని నైజం
- అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలం
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసినట్టు స్థానికంగా చర్చ



ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది పార్టీలో జోరు పెరగాలి కానీ శేరిలింగపల్లి కాంగ్రెస్ తిరోగమనంలోకి వెళ్తోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదీశ్వర్‌గౌడ్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకున్నారు. కానీ అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. అతని వైఖరి అంతుచిక్కడం లేదు. అతను ఎవరిని నమ్మడం లేదనే వాదన వినిపిస్తోంది. నియోజకవర్గంలో మొత్తం 10 డివిజన్‌లు ఉన్నాయి. కానీ పూర్తి స్థాయిలో ప్రచారం కూడా జరగడం లేదు. దాంతో ఎన్నికలకు ముందే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ చేతులెత్తే శారనే చర్చ స్థానికంగా జరుగుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితిపై కథనం.

3లో...

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కాంగ్రెస్ తాటకు చప్పుళ్లకు బయపడేది లేదు

- ఐటీ దాడుల్లో దొరికిందేమీ లేదు
- కాంగ్రెస్‌వి కుట్ర రాజకీయాలు
- దొంగలందరూ ఏకమై దుకాణం నడిపేందుకు కుట్ర
- కాంగ్రెస్ నాయకులు బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి
- నిజమైన కాంగ్రెస్ పాత నాయకులందరికీ బీఆర్ఎస్‌లో తలుపులు తెరుచుంటాయి
- తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

3లో...



ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి



- జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి
- అధికారులతో వీసీ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి రిటర్నింగ్ అధికారులు, మోడల్ అధికారులు, ఎస్ హెచ్ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల విధి నిర్వహణలో చేపట్టాల్సిన విషయాలపై జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పాటిస్తూ, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని, పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు చేరేంత వరకు పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు

మిగతా 2లో...

c m y k

వాకర్స్‌ను కలిసి ప్రచారం చేసిన గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బొటానికల్ గార్డెన్ వద్ద వాకర్స్‌ను కలిసి అరేకపూడి గాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరోసారి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మా సపోర్ట్ గాంధీకే..

- శేరిలింగంపల్లి టీడీపీ నాయకులు



నవతెలంగాణ-మియాపూర్

స్థానిక పరిస్థితులను బట్టి తమ మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకే ఇస్తామని టీడీపీ నాయకులు తెలిపారు. మియాపూర్‌లో ఆదివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం ఏ ఒక్క పార్టీకి మద్దతిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించలేదని కేవలం స్థానికంగా ఉండే పరిస్థితులను బట్టి మద్దతు తెలియజేయాలని తమ నిర్ణయానికి వదిలేసిందని తెలిపారు. అందుకే సంపూర్ణంగా అభివృద్ధి చేస్తున్న గాంధీకి మద్దతు తెలియజేస్తున్నట్టు వారు వివరించారు. కొంతమంది ప్రకటనలు చేయడం ద్వారా టీడీపీ శ్రేణులు గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. స్థానిక నాయకత్వం సంపూర్ణంగా గాంధీకే మద్దతు ఉంటుందని తెలిపారు. చందానగర్ అధ్యక్షుడు చిట్టిబాబు అట్లూరి, అల్విన్ కాలనీ ప్రెసిడెంట్ రాజేందర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్లఓ చేరుతున్నారని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు మండలం ఓగిపూర్ మాజీ సర్పంచ్ రత్నాకర్, కాంగ్రెస్ నాయకుడు సునీల్ కుమార్, కురువ రమేష్, రవి, చింతామణి పట్నం గ్రామానికి చెందిన తాండూరు యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డితోపాటు యువ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి కాంగ్రెస్‌ని వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్డ్ మోడల్‌గా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణను విస్మరించి అభివృద్ధిని అడ్డుకున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్లలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. కార్యకర్తల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జెజ్జనకరి జనారే.. ఎర్రజెండా గెలవాలే..





(మొదటి పేజీ తరువాయి)

ఊసరవెల్లి రంగులు మార్చే రాజకీయ నాయకులు నమ్ముకున్నారని విమర్శించారు. వారికి ఎవరు డబ్బులిస్తే వారి పాటేనన్నారు. ఉదయం బీఆర్ఎస్, మధ్యాహ్నం బీజేపీ, సాయంత్రం కాంగ్రెస్ అన్నట్లుగా డబ్బులకు అమ్ముడు పోయే నాయకులను దరిచేరనీయెుద్దని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ సర్కార్ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలతో అబాసుపాలయ్యిం దన్నారు. రెండు సార్లు అధికారమిస్తే పేదలను నట్టేట ముంచిందన్నారు. ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ రెండు పార్టీలను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఫార్మాసిటీ రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కోటి రూపాయల విలువ చేసే ఎకరా భూమికి నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండిందన్నారు. కానీ 2013 భూ సేకరణ చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రజా కంటక పాలన కొనసాగించిందని చెప్పారు. ఆ పార్టీ విధానాలు సైతం ప్రజలకు బంధకాలుగా మారాయన్నారు



ఎర్రసేనల భారీ రోడ్ షో..

ముందుగా ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రం నుంచి వందలాది మంది విద్యార్థులతో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. అక్కడకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది ప్రజలు ఎర్రజెండాలు చేబూని భారీ రోడ్ షోకు బయలుదేరారు. మంచాల రోడ్డు మీదుగా మంఖాలమ్మ ఆలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పాత బస్టాండ్, ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ రోడ్ షో సాగింది. రోడ్ షో మార్గమధ్యలో సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచార రథంపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చైతన్య రథంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్యతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జయలక్ష్మి ఉన్నారు. చైతన్య రథానికి ముందు మహిళలు ఎర్రజెండా పాటలకు వేసిన చిందులతో హెూరెత్తించారు. బతుకమ్మ ఆటలతో మారుమోగించారు. డోలు చప్పుళ్లు, యువత కేరింతలతో ఇబ్రహీంపట్నం పురవీధులు మారుమోగాయి. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ జెండా చేబూని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓటు అంటూ నినాదించారు. ఎర్రజెండా అజేయమంటూ ముందుకు సాగారు. ఎర్రజెండా ఔనత్యాన్ని చాటే పాటలతో కళాకారుల డప్పు చప్పులతో ఉత్సాహపూరితంగా రోడ్ షో సాగింది. ఇబ్రహీంపట్నం చౌరస్తాలో జరిగిన బహిరంగ సభ అనంతరం సైతం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి భాస్కర్, ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యతో పాటు వందలాది మంది మహిళలతో చిందులేశారు. గంట సేపు అంబేద్కర్ చౌరస్తాను హెూరెత్తించారు. దాంతో ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని ప్రతినబూనారు.

బృందా కారత్‌కు బతుకమ్మ బహుకరణ..

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిని గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన రోడ్ షోకు ముఖ్య అతిథిగా హాజరైన బృందా కారత్‌కు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఇబ్రహీంపట్నం మాజీ శాసన సభ్యులు మస్కు నర్సింహ సతీమణి మస్కు అరుణ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మను అందజేశారు. అనంతరం జాపాల గ్రామానికి చెందిన పార్టీ నాయకత్వం రైతు నాగలిని అందజేశారు. మహిళల కేరింతలతో కూడిన బతుకమ్మ పాటలను చూసి బృందా కారత్ ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మహిళల త్యాగాలు, పోరాటాలతో కూడిన కమ్యూనిజం అజేయమని సూచించారు. మహిళలు సంయుక్తంగా ఎర్రజెండాను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

కిటకిటలాడిన ఇబ్రహీంపట్నం

సీపీఐ(ఎం) రోడ్ షోతో ఇబ్రహీంపట్నం కిటికీలాడింది. దారి పొడవున సీపీఐ(ఎం) శ్రేణులు డ్యాన్సులు చేస్తూ ముందుకు సాగారు. రోడ్ షో అగ్రభాగాన బతుకమ్మతో ఐద్వా జిల్లా నాయకురాలు మస్కు అరుణనర్సింహ ముందు భాగాన నడిచారు. కార్యకర్తలు టపాకులు కాల్చుతూ ఉత్సాహాన్ని నింపారు.



ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునే విధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు రెండు రోజులపాటు బీఎల్ఓలతో కలిసి ఓటర్ ఎపిక్ కార్డులు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 29న ఉదయం 9:30 గంటల నుండి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎన్నికల సిబ్బందిని మధ్యాహ్నం 1:30 గంటలకు వాహనాలలో ఎక్కించి పోలీస్ ఎస్కార్టుతో రిటర్నింగ్ అధికారి చూపిన మార్గం ద్వారా మధ్యలో వాహనాలను ఆపకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోనేలా చూడాలన్నారు. 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 30 వ తేదీ రాత్రి వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచార కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున, ఎలాంటి డబ్బులు, మద్యం పంపిణీ జరగకుండా ఆర్ఓలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు పూర్తి జాగ్రత్త వహించాలన్నారు. మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీంలు పనిచేస్తున్నాయని, అవసరం మేరకు అదనంగా సిబ్బందిని కేటాయిస్తామన్నారు. 48 గంటలు పూర్తి జాగ్రత్తతో విధులు నిర్వహిస్తూ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని గుర్తించి తరలించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహిస్తామన్నారు. పోలింగ్, కౌంటింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణన్, డీపీఓ తరుణ్‌కుమార్, డీసీఓ శంకరాచారి, సీపీఓ నిరంజన్ రావు, ఆడిట్ ఆఫీసర్ వీరభద్ర రావు, డీఈఓ రేణుక దేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో కారు జోరు

నవతెలంగాణ-మియాపూర్

తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని, అభివృద్ధికే ప్రజలంతా పట్టం కట్టాలని బీఆర్ ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి, అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబా బా, పార్టీ శ్రేణులతో కలిసి గాంధీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.9 వేల కోట్లతో పనులు చేపట్టామన్నారు. 3వ సారి అధికారంలోకి రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం మరిం త అభివృద్ధి సాధించాలంటే 30న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

బీఎల్ఎఫ్ అభ్యర్థులు గెలిపించాలి

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి



నవతెలంగాణ-మియాపూర్

బహుజన రాజాధికారం ఏ లక్ష్యంగా బీఎల్ఎఫ్ పనిచేస్తోందని, ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలిపిందని, వారిని గెలిపించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి రవి కోరారు. ఆదివారం శేరిలింగంపల్లి బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్‌కుమార్ ముదిరాజ్‌కు మద్దతుగా మియాపూర్‌లో బహిరంగ సభ నిర్వహించారు ఈ సభకు రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో బూర్జువా పార్టీలను ఓడించాలన్నారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సభలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, ప్రజలు, స్థానికులు

తిరోగమనంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్

- అంతుచిక్కని అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ వైఖరి
- ఎవరిని నమ్మని నైజం
- అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలం
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసినట్టు స్థానికంగా చర్చ

ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది పార్టీలో జోరు పెరగాలి కానీ శేరిలింగపల్లి కాంగ్రెస్ తిరోగమనంలోకి వెళ్తోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదీశ్వర్‌గౌడ్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకున్నారు. కానీ అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. అతని వైఖరి అంతుచిక్కడం లేదు. అతను ఎవరిని నమ్మడం లేదనే వాదన వినిపిస్తోంది. నియోజకవర్గంలో మొత్తం 10 డివిజన్‌లు ఉన్నాయి. కానీ పూర్తి స్థాయిలో ప్రచారం కూడా జరగడం లేదు. దాంతో ఎన్నికలకు ముందే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ చేతులెత్తే శారనే చర్చ స్థానికంగా జరుగుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితిపై కథనం.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న నియోజ కవర్గం ఇదే. ఇక్కడ అన్నివర్గాల వారు ఉంటారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి జగదీశ్వర్‌గౌడ్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుండే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన జగదీశ్వర్‌గౌడ్ మొదటిసారి కార్పొరేటర్‌గా గెలుపొందిన అయన తర్వాత అప్పటి టీఆర్ఎస్‌లో చేరారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆయన తోపాటు తన భార్యకు కార్పొరేటర్ టికెట్ ఇప్పించుకున్నారు. ఎన్నికల్లో మాదాపూర్, హాఫీజ్‌పేట నుంచి ఇద్దరు గెలిపించారు. ఇటీవల ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దాంతో జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడం, పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే గాంధీకే టికెట్ కేటాయించడంతో జగదీశ్వర్‌గౌడ్ తన భార్యతో కలిసి రేవంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

పార్టీలో చేరగానే కాంగ్రెస్ టికెట్

జగదీశ్వర్‌గౌడ్ దంపతులు కాంగ్రెస్‌లో చేరగానే పార్టీ శేరిలింగంపల్లి టికెట్ కేటాయించింది. గతంలో ఇక్కడ నుంచి రఘునాథ్‌యాదవ్, జైపాల్ టికెట్ ఆశించారు. కానీ పార్టీ మాత్రం జగదీశ్వర్‌గౌడ్ వైపే మొగ్గు చూపింది. అయితే టికెట్ దక్కించుకున్న జగదీశ్వర్‌గౌడ్ ప్రచారంలో మాత్రం పూర్తిగా వెనుకబడి ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ వ్యవహార తీరుపట్ల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అయోమయంలో ఉన్నారు. వ్యక్తి గతంగా ఎలాంటి ఆరోపణలు లేనప్పటికీ అందరిని కలుపుకోనిపోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరడంతో ముందు నుంచి కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ఇతర డివిజన్‌లకు ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడి స్థానిక నేతలను పట్టించుకోవడం లేదనేది వాదన వినిపిస్తోంది.

తగ్గుతున్న గ్రాఫ్

ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తుందని భావించారు. గెలిచే పరిస్థితి కూడా ఉండొచ్చని ఊహించారు. కానీ నామినేషన్ నుంచి ఇప్పటి వరకు సమయం గడుస్తున్న కొద్ది కాంగ్రెస్ తగ్గుముఖం పడుతోంది. దీనికి కారణం లేకపోలేదు. అభ్యర్థి వైఖరే ఇందుకు కారణమని పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉంటే పార్టీ నుంచి ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఇన్‌చార్జిని నియమించలేదు. దాంతో ఎన్నికల్లో ఎలా వ్యవహారించాలి.. ఎలా ముందుకు వెళ్లాలి.. పోల్ మేనేజ్‌మెంట్ ఎలా చేయాలి అని పార్టీ నుంచి దిశనిర్దేశం చేసే వారే కరువయ్యారు. ఇక అభ్యర్థి సైతం గ్రౌండ్ లెవల్‌లో అందరితో కలవకపోవడం, ప్రణాళిక ప్రకారం ప్రచారం చేయకపోవడంతో పార్టీ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. ఏదిఏమైనా శేరిలింగంపల్లిలో ఓ దశలో గెలుస్తాదని భావించిన కాంగ్రెస్.. అభ్యర్థి వైఖరి, ప్రచార తీరు.. ప్రస్తుతం స్థానిక అంశాలను పరిగణలోకి తీసుకుంటే.. కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వకపోవడంపై ఎన్నికల సిబ్బంది ఆందోళన



నవతెలంగాణ-మియాపూర్

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని టీఎస్ యూటీఎఫ్, యూటీఎఫ్ నాయకు లు, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఆదివారం వెంకటేశ్వర ఆర్చిటెక్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో వారు ఆందోళన చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడు తూ ఎన్నికల అధికారుల నిర్లక్ష్యంతో శేరిలింగంపల్లికి కేటాయించబడ్డ 200 మంది తమ ఓటు హక్కును కోల్పోతున్నారని అన్నారు. 20 రోజుల క్రితమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు 600 మంది సిబ్బంది దరఖాస్తు చేసుకోగా కేవలం 400 మంది సిబ్బందికి అవకాశం ఇచ్చారని వాపోయారు. తమకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు ఓటు వేసే అవకాశాన్ని ఇవ్వాలని లేదా విధుల నుండి మినహాయించి ప్రత్యక్ష ఓటింగ్‌లో పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు వెంకటయ్య, నర్సింహులు గౌడ్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, శ్రావణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తాటకు చప్పుళ్లకు బయపడేది లేదు

- ఐటీ దాడుల్లో దొరికిందేమీ లేదు
- కాంగ్రెస్‌వి కుట్ర రాజకీయాలు
- దొంగలందరూ ఏకమై దుకాణం నడిపేందుకు కుట్ర
- కాంగ్రెస్ నాయకులు బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి
- నిజమైన కాంగ్రెస్ పాత నాయకులందరికీ బీఆర్ఎస్‌లో తలుపులు తెరుచుంటాయి
- తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్ తాటకు చప్పుళ్లకు బయపడేది లేదని, ఐటీ దాడుల్లో దొరికిందేమీ లేదని తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరులో కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు అదిరేది లేదు ..తగ్గేదే లేదని అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ తాటకు చప్పుళ్లకు బయపడేది లేదన్నారు. ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ ప్రజలందరూ తమకు మద్దతుగా ఉన్నారన్నారు. రాజకీయ కుట్రతో పాటు తనపై కూడా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికుట్రలు చెసినా అదిరేది లేదు బెదిరేది లేదన్నారు. దొంగలు దొంగలు ఒక్కటై లేని పోని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. తీంసాన్‌పల్లి గ్రామంలో రైతులను ఇబ్బందులు పెట్టిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. నియోజకవర్గంలోని 133 సంఘాలలో ఇప్పటికే 117 సంఘాలతో ఘనంగా సమావేశాలు నిర్వహించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు, బెదిరింపు రాజకీయాలు మానుకోవాలన్నారు. డిసెంబర్ మూడవ తేదీన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో శిక్ష పడడం ఖాయమన్నారు.

తాండూరు నాయకులు బయట వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు. తాండూరు అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిజమైన పాత కాంగ్రెస్ నాయకులకు తమ పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయన్నారు. తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కుట్రలతోనే తమపై తమ సన్నిహితులపై ఐటీ దాడులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించండి

- కొత్తపల్లి ఉప సర్పంచ్ కావాలి జగన్
- రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు ప్రజలంతా ఓట్లు వేసి గెలిపించాలని కొత్తపల్లి ఉప సర్పంచ్ కావలి జగన్ కోరారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇబ్రహీంప ట్నంలో జరిగే సిపిఎం రోడ్ షోకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచే ఎర్రజెండా పార్టీని గెలిపించాలని కోరారు. గతంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు ఇండ్ల స్థలాలను, రేషన్ కార్డులు ఇప్పించినట్టు గుర్తు చేశారు. బూర్జువా పార్టీలు ఈనాడు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, వేల కోట్ల కొద్ది పేదల సొమ్మును దోసుకుని తిన్నారని విమర్శించారు. పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకను గెలిపించి అసెంబ్లీకి పంపాలని పేర్కొన్నారు. కొత్తపల్లి నాయకులు కృష్ణ, విప్లవ కుమార్, సామెల్, జంగయ్య పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ప్రజలంతా ఎర్రజెండాను మరువదు

- ధర్మన్నగూడ సర్పంచ్ మండల బాషయ్య
- సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య గెలుపునకు కృషి చేయాలి



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలంతా ఎర్రజెండాను మరువద్దని, పేదల కోసం చేసిన ఉద్యమాలను గుర్తించుకోవాలని సర్పంచ్ మండల బాషయ్య సూచించారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటేయాలని నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ భూములను పంచిపెట్టిందని గుర్తు చేశారు. దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేదల విముక్తి కోసం ఎర్రజెండా పని చేసిందని తెలిపారు. యాచారం మండలంలో ఇండ్ల స్థలాల కోసం, అసైన్డ్ భూముల పట్టాల కోసం పోరాటం చేసిందని చెప్పారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తు న్నాయని విమర్శించారు. ఈ రెండు బూర్జువా పార్టీల అభ్యర్థులను ప్రజలంతా చిత్తుగా ఓడించాలని సూచించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు శ్రీమన్నారాయణ, పెరుమాండ్ల రమేష్, శ్రీశైలం, సత్తయ్య, నరేష్, గణేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తే చర్యలు

- సీఐ అనంతయ్య రూ. 17 వేల 300 విలువ గల మద్యం పట్టివేత

నవతెలంగాణ- తాండూరు.రూరల్

మద్యం అక్రమంగా విక్రయించి, తరలించినా చర్యలు తీసుకుంటామని సీఐ అనంతయ్య హెచ్చరించారు. ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ తాండూరు మండలం ఓగిపూర్ గామంలో జెట్టి గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు చేశారు. ఈ దాడుల్లో మొత్తం 96 బీరు బాటిళ్లు, లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 17వేల 300 ఉంటుంది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టినట్టు తెలి పారు. విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్టు చెప్పారు. గ్రామాల్లో మద్యం నిల్వ ఉంటే, ఓటర్లకు పంచే ప్రయత్నం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భీమయ్య, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

వికారాబాద్‌లో బీఆర్ఎస్‌దే గెలుపు

- మండల రైతు బంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌దే గెలుపు అని మండల రైతు బంధు అధ్యక్షుడు నాయక్ గౌడ్ అన్నారు. మండలంలోని కొంషట్‌పల్లి గ్రామంలో ఆదివారం గ్రామ అధ్యక్షుడు వీరేశంగౌడ్‌తో కలిసి ఆనంద్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బడే కుమార్
- మొండి గౌరెల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మొండిగౌరెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బడే కుమార్ అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లిలో హస్తం గుర్తుకు ఓటేయాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. పేదవాడికి ఇల్లు, రేషన్ కార్డు రావాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి ఓటేసి గెలిపించాలని కో రారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ప్రజలంతా ఆలోచించి హస్తం గుర్తుకు ఓటేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి యాదయ్య, అశోక్ రెడ్డి, సంఘం రవి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లంతా హస్తం గుర్తును మరవద్దు

- కాంగ్రెస్ నాయకుడు వరికుప్పల సుధాకర్
- మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఆపలేరు
- కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం



నవతెలంగాణ-యాచారం

ఓటర్లంతా హస్తం గుర్తును మరువద్దని, కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు వరికుప్పల సుధాకర్ అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో నీళ్ల,నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గ్రామాలలో పేదవారికి ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు రాకపోవడంతో వారంతా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అందుకే రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలని కోరారు. గాలి మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగారెడ్డి వైపు వీస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని అన్నారు. ప్రజలంతా ఆలోచించి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాల అభివృద్ధి





- కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- మండలంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని మేడిగడ్డ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పుకొచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్, తావుర్య, రాంజా, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై చేరికలు

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆమనగల్ మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య అన్నారు. పార్టీలో చేరిన వారికి గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాదర్ ఖాద్రీ, ఆవ్వారి శివలింగం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HONLBE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM

I.A.NO. 414, 415 & 416 OF 2023

IN

O.S. No. 255 of 2022

BETWEEN:

Kummari Lingamma ... Petitioner/Plaintiff

AND

Kummari Ramulamma and others ... Respondents/ Defendants

To

1. Kummari Balamani W/o. Late K @ Japala Babaaih, Aged about: 65 years, Occ: House wife,R/o. Rachaloor Village,Kandukoor Mandal, Ranga Reddy District. Respondent No.19
2. Kummari Sunitha W/o. Ravider, Aged about: 40 years, Occ: Business,R/o. Rachaloor Village, Kandukoor Mandal, Ranga Reddy District. Respondent No.20
3. Kummari Anitha W/o. late Balraj, Aged about: 38 years, Occ: House wife,R/o. Thummalur, Mahesh waram mandal,Ranga Reddy District, TS. Respondent No.21
4. Anitha W/o. late Balraj, aged about: 50 years,Occ: House wife, Karmanghat,Saroornagar mandal, R.R. District. ...Respondent No.22

NOTICE

Please take notice that the above I.A filed against you for bring the L.R's of Late Babaiah and Late Sowkuntla Sathamma and the main suit filed for partition and separate possession against the respondents/defendants, in respect of agricultural lands respectively land in Sy no. 62/a, 62/aa, 62/e, 62/ee to an extent of ac. 4-21 guntas and sy no. 63/a, 63/aa, 63/e, 63/u to an extent of ac. 5-19 guntas, total admeasuring ac.10-00 guntas, situated at Rachaloor village, Kanduku mandal, Ranga Reddy District, vide I.A's.No. 414, 415, 416 of 2023 in O.S.NO.255 of 2022 pending on the file of Hon'ble Principal Senior Civil Judge Ranga Reddy District, AT. Ibrahimpatnam and the above Suit is posted on 15/12/2023 for your appearance, so you are hereby to appear in person are through counsel in the above said date at 10.30 AM before said Hon'ble court failing which matter is decided in accordance with Law.

(By order of the Court)

L. SANTOSH KUMAR
ADVOCATE
COUNSEL FOR PLAINTIFF
Office:
Flat No. G-1, 1 st Floor,Sri Balaji Residency,New Green City, Rajendranagar, Budvel, Hyderabad-500 030
Cell: 9490559795

పేదల సంక్షేమమే మంచిరెడ్డి ధ్యేయం

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రశాంత్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి
- నాలుగోసారి ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలుపు ఖాయం
- మొండి గౌరెల్లి నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-యాచారం

పేదల సంక్షేమమే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ధ్యేయమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి నుంచి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా యువత చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో గులాబీ గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని చెప్పారు. ఉద్యమ గడ్డమీద నాలుగోసారి ఎమ్మెల్యేగా కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేసిన కృషికి ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత గులాబీ పార్టీలో చేరుతున్నారని వివరించారు. మొండి గౌరెల్లి బీఎస్పీ, టీడీపీ నుంచి చేరిన యువతకు ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా కిషన్ రెడ్డి కొండంత అండగా నిలబడతారని ప్రశాంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపునకు కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, సర్పంచ్ బండిమీది కృష్ణా మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టల కృష్ణయ్య, తాండ్ర శివలింగం, డేరంగుల శ్రీనివాస్, మస్కూరి స్వామి, శ్రీనివాస్ చారి, గణేష్, కృష్ణ, ప్రహ్లాద, శంకరయ్య, ఎట్టి లింగం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

మొగిలిగుండ్లలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని మొగలిగుండ్ల గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ
- మొండిగౌరెల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-యాచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లిలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, వీధి దీపాల నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత, వంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని వివరించారు. ఎంతోమంది వృద్ధులకు ఆసరా పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు అందించారని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా అభివృద్ధి చేసిన కిషన్ రెడ్డికి ఓట్లు వేసి నాలుగో సారి గెలిపించాలని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల కృష్ణ, శివలింగం, శ్రీనివాస్ చారి, నక్క బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పైలెట్ గెలుపు కోసం గడపగడపకూ ప్రచారం

నవతెలంగాణ-కోట్‌పల్లి



తాండూర్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి గెలుపు కోసం గడపగడపకూ ప్రచారం నిర్వహించినట్టు ఎంపీటీసీ అంబిక రాజు తెలిపారు. ఆదివారం కోట్‌పల్లి మండల పరిధిలోని ఒగ్లపూర్ గ్రామంలో తాండూరు శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ నాయకులు మాదగొని జంగయ్యగౌడ్

నవతెలంగాణ-మంచాల



ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు మాదగొని జంగయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హాయంలో ఇబ్రహీంపట్నంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. అభివృద్ధి జరగలంటే మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గ రాములు,ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,నాయకులు సాతిరి ఎల్లేశ్, పాంబల శివ కుమార్, చీమర్ల క్రాంతి కుమార్, తదితరులు ఉన్నారు..





గెలిపించే బాధ్యత మీది..అభివృద్ధి మా బాధ్యత

- అర్హులైన అందరికీ దళిత బంధు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆనంద్ భార్య సబితా ఆనంద్

నవతెలంగాణ-మర్పల్లి

నాయకులు, కార్యకర్తలు మూడు రోజులు కష్టపడి ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత మాది అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి సబితా ఆనంద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు కోసం ఎంపీటీసీ సంగీత వసంత్, మాజీ జడ్పీటీసీ శోభారాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంతోషి, మహిళలు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తుందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి మరింత ముందుకు కొనసాగాలంటే నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కష్టపడి డాక్టర్



మెతుకు ఆనంద్‌ను అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆనంద్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





పైలెట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి





- మున్సిపల్ కౌన్సిలర్ విజయ దేవి రంగారావు
- తాండూరులో ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-తాండూరు

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ కౌన్సిలర్ విజయ దేవి రంగారావు కోరారు. తాండూరు మున్సిపల్‌లో కౌన్సిలర్ విజయదేవి రంగారావు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించు కోవాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తాండూరు అభివృద్ధి కోసం ఆహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రజలు అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజా ఆశీర్వాదమే పైలెట్ రోహిత్‌రెడ్డి విజయానికి పునాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



● సర్పంచ్ శోభా రాణి రాములు

నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ శోభారాణి రాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఒగ్లపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. తాండూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రచారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని రోహిత్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాయకులు రాజు, బాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ఇంటింట ప్రచారం



నవతెలంగాణ-శంకర్పల్లి

బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే యాదయ్య గెలుపు కోసం మున్సిపల్ పరిధిలోని 13,14 వార్డుల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్న, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగా రెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింట ప్రచారం



నవతెలంగాణ-శంకర్పల్లి

కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీం భారత్ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండలంలోని మహాలింగాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి కాడిగళ్ల రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ అడ్డ అని మరొకసారి రుజువు చేయడానికి ఓటరు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకరయ్య, లక్ష్మారెడ్డి, నరసింహులు, భవాని రాజు, శివకుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ-శంకర్పల్లి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్ సతీమణి జ్యోతి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేవెళ్లలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి శంకర్పల్లి మండలం నుంచి మైనార్టీ సోదరులు తరలివెళ్లారు. వారిలో మాజీ ఎంపీటీసీ ఎజాస్, మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, సంయుద్దీన్, సమీ, అస్లాం, ఖయ్యూం, అజం, అజ్మత్, నసరుద్దీన్, యూసుఫ్, అదీఫ్, మోహిని తదితరులున్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి

● బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని 2,3 వార్డ్‌లో బంగారిగాళ్ల జంగయ్య ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయన్నారు. ప్రతి గడపకు ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యకర్తలు ఈ నాలుగు రోజుల కష్టపడి పని చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరికలు

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ- తాండూరు రూరల్

రాష్ట్రంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యి, పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యరి రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు మండలం సంగం కాలన్ మాజీ సర్పంచ్ రత్నాకర్, కాంగ్రెస్ నాయకుడు సునీ ల్ కుమార్, కురువ రమేష్, రవి, చింతామణి పట్నం గ్రామానికి చెందిన తాండూరు యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డితోపాటు యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తల సహకారంతో



నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

సంపూర్ణ ప్రజా సంక్షేమ అభవృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం





● ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ- చేవెళ్ల

సంపూర్ణ ప్రజా సంక్షేమ అభవృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం అని చేవెళ్ల ఎమ్మెల్యే, బి ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి, మడికట్టు, తల్లారం, దుద్దాగు తదితర గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ...అభివృద్ధికి పట్టం కట్టండి, కాంగ్రెస్, బీజేపి పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. మీ దీవేనలు, ఆశీర్వాదాలు ఉండాలని... అభివృద్ధి చేసే నన్ను వదులుకోవద్దన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జెడ్పిటిసి సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీ టీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, అయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, సురేందర్, అనూష సత్యయ్య, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్లని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, రమణారెడ్డి, ఎదిరి రాములు తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లకు సంపూర్ణ మద్దతు'



నవతెలంగాణ- శేరిలింగంపల్లి

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు మోసం చేశాయని, బీసీలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని, గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత ముదిరాజ్‌ను గెలిపించుకోవాలని తెలంగాణ బీసీ, ముదిరాజ్ సంఘ నాయకులు, దళిత విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ..నిరంతరం బహుజన, బడుగు బలహీనర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తూ, బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించే గోషా మహల్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత ముదిరాజ్ ను రాజకీయ పార్టీలకు అతీతంగా గెలిపించాలని గోషామహల్ నియోజక వర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివ ముదిరాజ్, నర్సింహా ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, వెంకటేష్, రఘు, నరేందర్, ఉదయ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ఫోర్స్‌తో కవాతు



నవతెలంగాణ-పరిగి

పరిగి మండల పరిధిలోని సుల్తాన్పూర్, నస్కల్, సైదుపల్లిగ్రామాల్లో సెంట్రల్ ఫోర్స్‌తో ఆదివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరామయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా సమస్య త్మకమైనటువంటి గ్రామాలలో సెంట్రల్ ఫోర్స్ తో కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతనంలో జరిగేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఎక్కడ కూడా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి







- యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్
- కసిరెడ్డికి మద్దతుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం
- పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖులు, యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్ పట్టణ సమీపంలోని డీఎంకే ఫంక్షన్ హాల్లో యువ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్, కర్ణాటక ఎమ్మెల్యే గరప, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, ఇన్‌చార్జి ఖలీల్, టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, నాగర్ కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్ తదితరులు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు అందరు ఏకతాటిపై నిలిచి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం ముఖద్వారం అయిన కడ్తాల్ నుంచి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్ కడ్తాల్ మాడ్గుల మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, కేతావత్ హీరాసింగ్ నాయక్, దళపతి, సోషల్ మీడియా ఇన్‌చార్జి నవీన్ నాయక్, అభినవ్ రెడ్డి, ఇమ్రాన్ బాబా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలి

- సర్పంచ్ ఎండీ హబీబుద్దిన్
- కొత్తపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-యాచారం

ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని నాలుగోసారి గెలిపించాలని సర్పంచ్ ఎండీ హబీబుద్దిన్ కోరారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో కొత్తపల్లిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ప్రభుత్వం సహకారంతో గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం, సిసి రోడ్లు, హరితహారం, పచ్చదనం పరిశుభ్రత వంటి అనేక కార్యక్రమాలు చేశామని చెప్పారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఏదో రూపంలో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందుతున్నారని వివరించారు. ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి బీఆర్ఎస్ నాయకులు చిక్కుడు గుండాలు, మాధవరెడ్డి, సత్యనారాయణ, చందర్ నాయక్, శివ, మణికంఠ చారి, లక్ష్మణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'మహేష్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి'





నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అసెంబ్లీ ఎన్నికల పరిగి నియోజకవర్గం ఇన్‌చార్జి నాగేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మహేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలన్నారు. అంతకు ముందు మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు యూసఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేబీ రాజు, మాజీ ఎంపిటిసి కృష్ణ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, వెంకటేష్ ,రుక్మద్దీన్, యూత్ బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మేకుల యాదగిరి, తుప్పలి మహేష్ కుమార్, కటికె నరేష్, తాజుద్దీన్, తుప్పలి మనోజ్ కుమార్, సత్తయ్య గౌడ్, కృష్ణయ్య, మాలే రాములు, తుప్పలి మల్లయ్య, శావుకు పెంటయ్య, బండని రాజు, కంకంటి కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోరాటాల పురటి గడ్డ ఇబ్రాహీంపట్నం

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య

నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నోముల, మంచాల గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే, పోరాటాల ఉద్యమ సారథి, ప్రశ్నించే గొంతుక పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోరింకల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు,మండల కమిటీ సభ్యులు ఎండి ఫాయస్ పాషా, శాఖ కార్యదర్శులు గడ్డం యాదయ్య, మాధరమోనీ గణేష్, నాయకులు గడ్డం సంజీవ, సి చిత్రం నాగరాజు తదితరులు ఉన్నారు.



ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసీఆర్ విఫలం

- హామీలు మరిచిన కేసీఆర్ షాద్‌నగర్ రావడం సిగ్గుచేటు
- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మాట నీటిమూటగానే మిగిలింది
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్



ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసీఆర్ విఫలమయ్యారని, కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. షాద్‌నగర్‌లో సభ ముఖంగా ఇచ్చిన హామీలను మరచిన సీఎం కేసీఆర్ మళ్ళీ ఏ మొహం పెట్టుకొని వస్తున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరు నమ్మే పరిస్థితి లో లేరని తెలిపారు. ఆయన మాటల గారడికి ప్రజలు రెండు సార్లు అధికారం ఇచ్చారని, ప్రజలను మోసం చేసింది చాలని ఇంకొకసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయిర్ కూర్చేసుకొని కూర్చొని కట్టిస్తానని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ రిజర్వాయర్ విషయంపై ఎక్కడ మాట్లాడడం లేదని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు సమ్మె చేసిందని తెలిపారు. రిజర్వాయర్ పూర్తి కాకపోతే ఓట్లు అడగమని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే కూడా ప్రజలను మోసం చేశారని వివరించారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని వాగ్దానం చేసి ఏం చేశారని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి నియోజకవర్గంలో ఎంతోమందికి లబ్ది చేయిస్తామని చెప్పారని వాటి సంగతి ఏమైందని ప్రశ్నించారు. దర్గా మాస్టర్ ప్లాన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అనేక వాగ్దానాలు చేసి నియోజకవర్గ ప్రజలను నమ్మించి మోసం చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, అలీఖాన్ బాబర్ రఘు, ఎండి ఖాదర్ గోరి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే పేదల రాజ్యం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎర్రజెండా గెలుపుతోనే పేదల రాజ్యం వస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ఇబ్రహీంపట్నంలో మరోసారి సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. దోపిడీ, భూర్జువా వ్యవస్థను కూలదోయాలన్నారు. భూ బకాసురులకు ఇబ్రహీంపట్నంలో స్థానం లేదన్నారు. కార్మికులు, కర్షకుల జీవితంలో బీఆర్ఎస్, గత కాంగ్రెస్ ప్రభుత్వాలు మార్పుతీసుకురాలేదని విమర్శించారు. అన్నగారిన వర్గాలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాలే అధికారం చెలాయించాలా? అని ప్రశ్నించారు. బీసీలకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదా అంటూ నిలదీశారు. 90శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లు 10శాతంగా ఉన్న అగ్రవర్ణాల అభ్యర్థులకు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఆ వర్గాలను ఓడించి బీసా అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తాము గెలిస్తే ఉచిత విద్యకు సాధనకు ఉద్యమిస్తామన్నారు. పేదలకు ధనికులకు ఒకే రకమైన వైద్యాన్ని అదించే విధంగా ముఖ్యమంత్రి, మంత్రుల గల్లాపట్టి సాధిస్తామన్నారు. పేదల్లో ఆత్మగౌరవం నింపుతామన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధులు కృష్ణమూర్తి, పోచమని జంగయ్య, పాషా నరహరి, కుకుడాల జంగారెడ్డి, తోడె అడివయ్య త్యాగాలతో నిండిన ఇబ్రహీంపట్నంలో భూపోరాటాలను కొనసాగిస్తామన్నారు. వారి నాయకత్వం వారసత్వాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రాంతంలో ఇండ్ల స్థలాల కోసం జరిగిన పోరులో అధికార పార్టీ ఎమ్మెల్యే పాత్ర ఎక్కడుందని ప్రశ్నించారు. గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని కొనసాగించారన్నారు. గత ఎన్నికలప్పుడు కన్పించిన కాంగ్రెస్ అభ్యర్థి మళ్లీ ఈ ఎన్నికలప్పుడే కన్పిస్తున్నారని విమర్శించారు. ఆయనకు ఎలా ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు తమ హక్కుల కోసం నిర్వహిస్తున్న ఆందోళనల్లో ఆ అభ్యర్థుల పాత్ర ఏముందని ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. పేద వర్గాల అభ్యర్థిగా, పోరాటాల వారసునిగా పగడాల యాదయ్య నిర్వహించిన పోరాటాలు కోకోళ్లలన్నారు. అందుకని బీసీ అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్లు మనవే సీట్లు కూడా వనమేనన్నారు. ఒక్క ఓటు కూడా అగ్రవర్ణాలకు పోవద్దన్నారు.

విద్యా, వైద్యరంగంపై కేంద్రీకరణ

ఎమ్మెల్యే అభ్యర్థి పి. యాదయ్య



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తనకు ఓట్లేసి గెలిపిస్తే ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన విద్యా, వైద్యం కోసం ఉద్యమిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి పి. యాదయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల రద్దుతో నిరుద్యోగుల బతుకుల్లో చీకట్లు వేసిన బీఆర్ఎస్ మళ్లీ ఏ విధంగా ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. ఒక్కరికి ఇళ్లన్న ఇచ్చారా అని ప్రశ్నించారు. రుణ మాఫీ ఏమైందని నిలదీశారు. పేదల భూములను పరిశ్రమల పేరుతో కాజేస్తున్నారని విమర్శించారు. దళితబంధు ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. మూడెకరాల పంపిణీని ఎందుకు పాతరేశారన్నారు. ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్మెట్ ప్రాంతాల్లో పేదలు వేసుకున్న గుడిసెలపై అధికారం పార్టీ ఎందుక నిర్బంధాన్ని కొనసాగించిందని నిలదీశారు. మాయమాటలతో మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వస్తున్నాయని చెప్పారు. ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతానికి తాగునీటి అందించిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందని చెప్పారు. ఎర్రజెండా నాయకత్వంలోనే సాగునీటిని సాధించి తీరుతామన్నారు. సీపీఐ(ఎం)ను గెలిపించి, మరోసారి ఇబ్రహీంపట్నం గడ్డపై ఎర్రజెండాను ఎగరేయాలని కోరారు.

భూ బకాసురుల భరతం పడతాం

- జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

భూ బకాసురుల భరతం పడతామని జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. పేదల నుంచి స్వాదీనం చేసుకున్న వేలాది ఎకరాల భూముల్లో స్థాపిస్తున్న పరిశ్రమల్లో ఎంత మంది స్థానికు ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు. కేవలం స్వీపర్ కొలువులేనా అని ప్రశ్నించారు. టెక్నికల్ కొలువులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా యజమాన్యాలకే ఊడిగం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మికుల గురించి పట్టించుకోని కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా నిలిచిన యాదయ్యను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, కవిత, జగదీష్, మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శులు సీహెచ్ జంగయ్య, ఆలంపల్లి నర్సింహ, శ్యాంసుందర్, జిల్లా కమిటీ సభ్యులు రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి, కె.జగన్, అంజయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, ప్రజానాట్యమండలి కళాకారుల బృందం పాల్గొన్నారు.

కదిలిన ఎర్రదండు

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయప్రతినిధి/ రంగారెడ్డి ప్రతినిధి



సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్‌కు బతుకమ్మను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహా భార్య అరుణ



సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్‌కు నాగలి బహుకరించిన రైతు సంఘం నాయకులు





















మొదలైన ప్రలోభాలు...!

- ఓటర్లకు ఎరవేస్తున్నారు
- కుల సంఘాలతో భేటీ



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఎన్నికలకు మరో నాలుగు రోజులు రోజులు మాత్రమే ఉంది. ఈ కొద్ది సమయం అన్ని పార్టీల అభ్యర్థులకు ఎంతో కీలకం. ఎలాగైనా ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలని బహుముఖ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తమ దగ్గర ఉన్న అన్ని పాచుకలనూ వాడుతున్నారు. ప్రత్యర్థుల కంటే ముందే ఆకట్టుకోవాలనే లక్ష్యంతో వికారాబాద్ జిల్లాలో అన్ని పార్టీలు ప్రలోభాలకు తెరతీశాయి. గ్రామాల వారీగా, వర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ.. వారికి కావాల్సింది చేస్తూ.. ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పోటా పోటీగా సభలు, రోడ్డు షోలు, పాదయాత్రలకు విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి జనాలను సమీకరిస్తున్నారు. సాయంత్రమయ్యే సరికి ఎవరెవరికి ఏమేమీ అవసరమో సమకూరుస్తున్నారు. బిర్యానీ పొట్లాలు, మందు సీసాలు విరివిగా లభిస్తున్నాయి. తాయిలాలు సమకూరుస్తూ విజయం తమేదనంటూ అభ్యర్థులు ఎవరికివారు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు చేరికలు

వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటిపడుతుండగా తాండూర్‌లో జనసేన వికారాబాద్ పరిగి కొడంగలలో బీజేపీ అభ్యర్థులను రంగంలోకి దించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు కాస్తూ కూస్తో ప్రభావం చూపించే చిన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు బరిలో ఉన్నారు. దీంతో పోటీ తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో ఎవరికి వారు గెలవాలనే పట్టుదలతో అందివచ్చిన అవకాశాలన్నింటినీ వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని అనే ప్రచారంతో అతని ఎలాగైనా ఓడించాలని ఉద్దేశంతో బీఆర్ఎస్ గట్టి ప్లాన్ చేస్తుంది. ఎన్నికల ముందు మంత్రి పదవి చేపట్టిన మహేందర్ రెడ్డి తనయుడు నరేందర్ రెడ్డి అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి అందువల్ల ఆయన గెలిపించేందుకు మహేంద్ర రెడ్డి కొడంగల్‌లోనే మకాం వేశారు. శనివారం కాంగ్రెస్ నేత బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదయింది. అక్కడ ఎన్నిక రసవత్తంగా మారుతుంది. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డిపై రైట్స్ నిర్వహించి రూ.26 లక్షల స్వాధీనం అక్కడా పోటీ రసవతంగా ఉందని చెప్పొచ్చు. ఆ నియోజకవర్గంతో పాటు మిగతా నియోజకవర్గంలోనూ మండల కేంద్రాల్లో సామాజిక వర్గాల వారీగా వేడుక మందిరాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. 'మీకేం కావాలో చెప్పండి.. మీ వర్గం ఓట్లన్నీ మాకే వేయండి..' అంటూ తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. హాజరైన వారందరికీ బిర్యానీ వంటి రుచికర భోజనాలు వడ్డిస్తున్నారు. వేరే పార్టీ నుంచి వారి పార్టీలోకి వచ్చి కండువా వేసుకునే వారి లెక్కలు వేరేగా ఉన్నాయి. ద్వితీయ శ్రేణి నాయకులు ముందుగా వారితో చర్చలు జరిపి ఒప్పిస్తారు. తరువాత అభ్యర్థులతో కండువాలు వేయించి, రూ.వేలు ముట్టచెబుతున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు బలంగా ఉన్న చోట ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు రూ.కోట్లు ఖర్చు చేసేందుకు ఏ మాత్రమూ వెనుకాడటం లేదనేది వినిపిస్తున్న మాట.

తాయిలాలు అందజేస్తూ..

ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇంటింటికీ పార్టీ గుర్తుతో ఉండే బ్యాలెట్ పేపర్‌తో పాటు, క్యాలెండర్లు అందజేస్తున్నారు. యువతకు క్రికెట్ కిట్లు, ఇతర ఆటల సామగ్రి అందజేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకొని వారికి ఇస్తున్నారు. ఏ అభ్యర్థితో సామగ్రి తీసుకుంటే.. పోలింగ్ రోజు వరకు వారికే ప్రచారం చేయాలనే నిబంధనల పెట్టుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారం చేసినందుకు రోజుకు రూ.600 నుంచి రూ.వెయ్యి, మద్యం, విందుభోజనం అందజేస్తున్నారు. ఓటర్లు అడిగితే రాత్రివేళ వారి ఇంటికి వెళ్లి మద్యం సీసాలు అందజేస్తున్నారు. చివరి 2 రోజులు ఓటుకు నోటు, మద్యం సీసాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లోని నాయకుల ఇళ్లకు ఈ పాటికే మద్యం కేసులు, డబ్బు సంచులు తరలించారనే చర్చ సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే డిగ్రీ విద్యార్థులకు విందు, మందులతో గాలం వేస్తున్నారు. దీని వల్ల కొత్తగా కొందరు యువకులు మద్యానికి అలవాటు పడుతున్నారు. దీనిపై తల్లిదండ్రులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని చోట్ల చీటీలు అందజేస్తున్నట్లుగా తెలుస్తోంది. గంపగుత్తగా వలస ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరు ఓటు వేసేందుకు వస్తే.. రాను, పోను రవాణా ఖర్చు, కొంత డబ్బును అందించేలా ద్వితీయశ్రేణి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. వీటితో పాటు ఇతరత్రా మార్గాల్లోనూ ప్రయతిస్తూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు తీవ్రం చేస్తున్నారు.

ముదిరాజులకు సముచిత స్థానం

- చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్

నవతెలంగాణ -చేవెళ్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముదిరాజులకు సముచితస్థానం లభిస్తుందని చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తూ కేసీఆర్ సముచితంగా స్థానం కల్పిస్తారన్నారు. ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. జలవనరుల్లో చేపల పెంపకం కోసం ఉచితంగా పిల్లలను ప్రభుత్వం అందిస్తున్నందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ..అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తున్న సీఎం కేసీఆర్ ముదిరాజ్ వర్గాలు గుండెల్లో పెట్టుకున్నాయన్నారు. ముదిరాజ్‌లు ఎన్నికల కు మద్దతుగా ఉండాలన్నారు



చేవెళ్లలో బీఆర్ఎస్ విజయఢంకా మోగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు చినంగి వెంకటేశం ముదిరాజ్, కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, బండారి వెంకటేష్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-పరిగి

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి అని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా కోఆర్డి నేటర్ మోత్కుపల్లిసంజీవ అన్నారు. ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని 10వ వార్డ్‌లో ఓటు దాని విలువ అనే అంశంపైన తెలంగాణ సంస్కృతిక సారధి కళాజాత టీమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పాటలు పాడుతూ ఓటు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ..30వ తేదీ జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. ఓటును మద్యానికి, డబ్బుకు అమ్ముకోకూడదని సూచించారు. కళాబృందం సభ్యులు భిక్షపతి, శ్రీనివాస్, వెంకట్ రాములు,సైదమ్మ అర్చన, సంధ్య,అనుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-శంకర్పల్లి

బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యను భారీ మెజార్టీతో మరోమారు గెలిపించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింగం ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఫరీద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మోకిలాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపాల్ చారి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని నాగారం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి నాగారం బీఆర్ఎస్ అధ్యక్షులు కరీం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తూ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను క్లుప్తంగా వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంబేద్కర్ కృషి ఫలితమే భారత రాజ్యాంగం



- అంబేద్కర్ చేయూత ఫౌండేషన్ చైర్మన్ తుప్పలి అశోక్ కుమార్



నవతెలంగాణ-కుల్కచర్ల

భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర కీలకమని అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు అంబేద్కర్ చేయూత ఫౌండేషన్ (ఏసీఎఫ్) వ్యవస్థాపకులు తుప్పలి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరునికి స్వతంత్ర భారతదేశంలో జీవించడానికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించింది అంబేద్కర్ మాత్రమేనన్నారు. యువత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, చాపల గూడెం సర్పంచ్ లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు రుక్మద్దీన్, అంజీలయ్య, నారాయణ, దళిత సంఘాల నాయకులు చుక్కయ్య, వెంకట్ రాములు, పి గోపాల్, నర్సింలు, బాబు, బిచ్చయ్య, దండు వెంకట్, బి సత్తయ్య, బైండ్ల ఎల్లయ్య, మహేష్, జానీ, శ్రీకాంత్, చందు, రవి, బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశమిద్దాం అభివృద్ధి చేస్తాడు



- ఎంపీటీసీ బందయ్య

నవతెలంగాణ-కోట్‌పల్లి

మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాడని ఎంపీటీసీ బందయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో వికారాబాద్ ఎమ్మెలు బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఆనంద్ చేసిన అభివృద్దే మళ్లీ గెలిపిస్తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైబల్లి, నాయకులు నర్సింలు, పురుషోత్తం, ఫెరోజ్, ఉసెన్, రాజు, రమేష్, శ్రీను, నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

ప్రకాషన్న గెలుపు అభివృద్ధికి మలుపు



విష్ణువర్థన్‌రెడ్డి సమక్షంలో సభకు వెళ్తున్న నాయకులు

- గండిపేట్‌లో ఇంటింటి ప్రచారం
- మణికొండ అశీర్వాద సభకేళ్లిన నాయకులు

నవతెలంగాణ-గండిపేట్



కౌన్సిలర్ శ్రీకాంత్‌రావ్ సమక్షంలో సభకు వెళ్తున్న నాయకులు

రాజేంద్రనగర్‌లో ప్రకాషన్న గెలుపు అభివృద్ధికి మలుపున్నారు. ఆదివారం ఉదయం నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను చిత్తుగా ఓడించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం అందుబాటుల్లో ఉండే ప్రకాషన్నను గెలిపించాలన్నారు. అనంతరం మణికొండలోని నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివేళ్లారు. సభకు నార్సింగి, మణికొండ, పుప్పాల్‌గూడ, మంచిరేవుల, కోకాపేట్, గండిపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి, హైదర్షాకోట్, కిస్మత్‌పూర్, హిమాయత్‌సాగర్, ఫిరంచెరువు, నేక్నాంపూర్, కార్యకర్తల ఆధ్వర్యంలో బస్సులో ప్రజలను పెద్ద ఎత్తున తరలించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్. వైస్ ఛైర్మెన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ అధ్యక్షులు ఎండీ బషీర్ బాయ్, ఆధ్వర్యంలో తరలిన నాయకులు



మేయర్ సమక్షంలో సభకేళ్లిన నాయకులు



వట్టినాగులపల్లి నుంచి విష్ణువర్దన్ సమక్షంలో సభకేళ్తున్న ప్రజలు, నాయకులు



ఎస్‌కె ముక్తార్ పాషా సమక్షంలో సభకేళ్తున్న నాయకులు



మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని అనుమాస్‌పల్లి గ్రామానికి చెందిన డొంక రామకృష్ణ, మాదాపురం లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి చేయూత

- యుపీఎస్ నోముల 7వ తరగతి పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-మంచాల



ఈ నెల 19వ తేదీ రాత్రి పోల్కంపల్లి సమీపంలో పల్లాటి ప్రశాంత్ సాగర్ రోడ్డు ప్రమాదానికి గురై గాందీ హాస్పిటల్ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ 20న మృతిచెందాడు. ఆయనతో పాటు 7వ తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థులు ఆదివారం అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 32 వేలు అందజేశారు. కార్యక్రమంలో చింత క్రింది శంకర్, ఐ.శ్రీకాంత్, నాగ రాజ్, బాల కృష్ణ, నల్ల మహేష్, గంట శివ ప్రసాద్, నల్ల రంజిత్ కుమార్, ఎండి ఫాయాస్, దండు ప్రవీణ్, ఐతరాజు బాను, నల్ల శివ కుమార్, ఆంజనేయులు, పుట్ట శంకర్, కృష్ణ, పల్లాటి మదు, పల్లాటి ప్రశాంత్, చిమనమోనీ శ్రీకాంత్, ఐ శివ, అక్షయ్, కంబాల పల్లి పుష్ప తదితరులు ఉన్నారు.





నిరుపేదలందరికీ అండగా కాంగ్రెస్

- ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- యాచారంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రోడ్ షో

నవతెలంగాణ-యాచారం

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం రాత్రి యాచారం మండల కేంద్రం, మొఘుళ్ళవంపు గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రోడ్ షోను నిర్వహించారు. ఈ రోడ్ షోలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని రంగారెడ్డికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి ఇల్లు, రేషన్ కార్డు, ఇంటి స్థలం ఇవ్వలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఫార్మా పేరుతో నాలుగు గ్రామాల ప్రజలను నిండా ముంచారని విమర్శించారు. పేదలను ఆదుకోవడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అందుకే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజలంతా కాంగ్రెస్ వైపు వస్తున్నారని గుర్తు చేశారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలిపారు. గులాబి పాలనలో తెలంగాణ ప్రజానికం అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ప్రజలంతా ఆలోచించి హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని పేర్కొన్నారు. తాను గెలిచిన తర్వాత పేదలందరినీ ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతిగల మైపాల్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాస్కు నరసింహ, మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీను నాయక్, సహకార సంఘం మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమృత సాగర్, ఉప్పల భాస్కర్, ఎండి గౌస్, మస్కు రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

- ఎన్నికల ప్రచారంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజీపూర్, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డితో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చినట్టు తెలిపారు. మౌలిక వసతులు కల్పించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేశామన్నారు. మరోసారి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనాజీపూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కావలి రంగయ్య, సహకార సంఘం వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య, సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి, కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, దండెం కృష్ణరెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలకష్ణ,చెరుకూరి రేణుక జగన్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.సత్తార్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, వివిధ కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలం జైత్వారం గ్రామా నికి చెందిన పలువురు కేఎల్‌ఆ ర్ కుమారుడు అభిషేక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ గెలుపునకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పొంగాల కార్యక్రమం

నవతెలంగాణ-కాప్రా

కమలా నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం కేరళ సంప్రదాయ పద్ధతిలో మలయాళీ లు అమ్మవారికి పొంగాల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్తిక పౌర్ణమి ముందు రోజును పురస్కరిం చుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఏ ఎస్.ఆర్.నాయర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మలయాళీలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, రాజు, రాజన్, బాల మురగన్,రాజేష్, కాలనీవాసులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'జర్నలిస్ట్‌లపై బీఆర్ఎస్ నాయకుల దాడి హేయం'

నవతెలంగాణ-మేడ్చల్

జర్నలిస్ట్‌లపై బీఆర్ఎస్ నాయకుల దాడి హేయమైన చర్యని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలు కృష్ణ ప్రియ మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలో కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఓ విలేకరిపై దాడి ఘటన మరువకముందే మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో మరో విలేకరిపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశా రు. ఆదివారం గౌడవెల్లిలో మంత్రి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు పంపిణీ చేసేందుకు టోకెన్లు ఇస్తుండగా అది చిత్రీకరిస్తున్న జర్నలిస్ట్‌పై దాడి చేశారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-కాప్రా

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం పూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోమటి రవి మాట్లాడుతూ.. భారతదేశంలో మనువాదం ప్రజల మధ్య చీలిక తెచ్చి శుద్రులను అగ్రవర్ణాలకు సేవకులుగా మార్చిన పరిస్థితి దీర్ఘకాలం నడిచిందన్నారు. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం బాబా సాహెబ్ అంబేద్కర్ రచించి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ లౌకిక రాజ్యాన్ని తీసుకొచ్చారు. ఆ రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ప్రజలకు అంకితం ఇచ్చారని తెలిపారు. ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచిస్తే ఆనాడు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించిందన్నారు. వారికి మ నువాదమే రాజ్యాంగమని చెప్పారని పేర్కొన్నారు. నేడు వారే బీజేపీ పేరుతో రాజ్యాన్ని పరిపాలిస్తున్నారని చెప్పారు. మనువాదానికి వ్యతిరేకంగా ప్రజ లందరూ ఐక్యంగా పోరాడి రాజ్యాంగం రక్షించుకోవాలని చెప్పారు. కేకే ప్రసా ద్ బాబు మాట్లాడుతూ.. రాజ్యాంగం రూపొందించేందుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈఆర్‌పీఎస్ నాయకులు నాగేశ్వరావు మాట్లాడు తూ.. రాజ్యాంగ హక్కులు నేటి పాలకులు హరిస్తున్నారని తెలిపా రు. ఆర్పీఐ అభ్యర్థి వేముల పుష్పలత మాట్లాడుతూ.. బడుగు వర్గాలందరికీ ఓటు హ క్కు ఇచ్చి ప్రజాస్వామ్యానికి కృషి చేసిన అంబేద్కర్‌కు ధన్య వాదాలు తెలిపా రు. ప్రముఖ న్యాయవాది ప్రభుదాసు రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు.

కాంగ్రెస్ ఓటమి ఖాయం : రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని బీఆర్ఎస్ ఉప్పల్ ఎన్నికల ఇన్‌ఛార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సైనిక్‌పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఓటమి ఖాయమని తెలిసి రేవంత్‌రెడ్డి చిల్లర పనులకు, చీప్ ట్రిక్స్‌కు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రూ.50 లక్షలకు ఎమ్మెల్సీని కొనబోయి దొరికిన దొంగ అని అన్నారు. కాంగ్రెస్ చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. కర్ణాటక ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఎలక్షన్ కోడ్‌ను పట్టించుకోకుండా తెలంగాణలో ప్రకటనలు ఇస్తుందని, దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పంచుతున్న గ్యారంటీ కార్డులు బోగస్ కార్డులు అని అన్నారు.

శేరిలింగంపల్లి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ప్రభుత్వ భూములను రక్షిస్తాం
- టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- శేరిలింగంపల్లిలో ప్రచారం



నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమ వుతుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. శేర్‌లింగం పల్లి,



చందానగర్, మదినగూడ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండాపూర్ ఆర్టీవో ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడా రు.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్య మవుతుందని అన్నారు. ఈ ప్రాంతాన్ని హైటెక్ సిటీ గా తయారు చేసిందే కాంగ్రెస్ అని గుర్తు గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి టైంలోనే అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారని, దాంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యం పెరిగి రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపార రంగాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ప్ర భుత్వ భూములను రక్షిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, నాయకులు రఘునం దన్‌యాదవ్, జెర్రేటి జైపాల్, హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితగౌడ్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలి



- పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

నవతెలంగాణ-యాచారం

పేద ప్రజల పక్షాన ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆ పార్టీ మండల కార్య దర్శి ఆలంపల్లి నరసింహ కోరారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్తలో ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ను గెలిపించాలని కోరారు. నాయకులు ముచ్చర్ల లాజర్, బూరె దేవయ్య, ఆలంపల్లి యాదయ్య, మద్ది లక్ష్మయ్య, గడ్డం యాదయ్య గడ్డం కుమార్, ఆలంపల్లి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో కేఎల్ఆర్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్‌గౌడ్, ఎగిరి శెట్టి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు గడిగే రాములుగౌడ్

నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్య ర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, ఎగిరి శెట్టి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు గడిగే రాములుగౌడ్ కోరారు. ఆదివారం కందుకూరు మం డల కేంద్రంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్‌కు 30 లక్షల మంది నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. మామ అల్లుళ్ళు కలిసి తె లంగాణ రాష్ట్రాన్ని దోచుకొని తింటున్నార న్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులు ఈ కురుక్షేత్రంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు, గిరిజనులకు, బీసీలకు, మైనారిటీలకు, ఇందిర మ్మ ఇచ్చిన భూములను సీఎం కేసీఆర్ బలవం తంగా లాక్కొని పేద ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. ఉద్యోగస్తులకు రావాల్సిన సొ మ్ము రాకుండా చేస్తున్నారన్నారు. ఆర్టీసీని దివాలా తీపించారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పెద్ద మోసం అన్నారు. ఏ పథకం కూడా ప్రజలకు సరిగా అందడం లేదని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రా రెడ్డిపై భూ అక్రమ ఆరోపణలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నారని, మహే శ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



బండారికి మద్దతుగా జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆదివారం నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3లల్లో ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బండారి

నాచారం గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మేడమ్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా గౌడ సంఘం సభ్యులు వారిని శాలువలతో సత్కరించి బండారికి మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ.. గౌడ సంఘం సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గౌడ కులస్తులకు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఎల్ఆర్‌ను గెలిపించి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. బండారికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశం

ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ గౌడ సంఘం భవనంలో కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు సమావేశం అయ్యారు. అంతకు ముందు బండారి లక్ష్మారెడ్డికి గౌడ సంఘం మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో బండారిని భారీ మెజార్టీతో గెలిపించుకుం టామని వారు తెలిపారు.